తెలంగాణ శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 191 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 16 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

### తన దాడిలో గాయపడిన టీవీ రిపోర్టర్ ను బహిరంగ

# క్షమాపణ చెప్పిన మోహన్ బాబు



**శాసనసభ / హైదరాబాద్ :** ఇటీవల ప్రముఖ నటుడు మోహన్ బాబు కుటుంబంలో ఆస్తుల వివాదం చెలరేగడం తెలిసిందే. ఈ క్రమంలో తన నివాసంలోకి ప్రవేశించిన మీడియా రిపోర్టర్లపై మోహన్ బాబు ఉగ్రరూపం ప్రదర్శించారు. టీవీ9 చానల్ రిపోర్టర్ రంజిత్ కుమార్ చేతిలోంచి మైక్ ను లాక్కున్న మోహన్ బాబు... ఆ మైక్ తో సదరు రిపోర్టర్ పై దాడి చేశారు.గాయపడిన రిపోర్టర్ రంజిత్ కుమార్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి రంజిత్ కుమార్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లారు.ఆ రిపోర్టర్ కు క్షమాపణలు

- ఇటీవల మోహన్ బాబు కుటుంబంలో ఆస్తుల వివాదం
- మోహన్ బాబు నివాసంలోకి ప్రవేశించిన మీడియా రిపోర్టర్లు
- టీవీ9 రిపోర్టర్ రంజిత్ కుమార్ పై మోహన్ బాబు దాడి
- ఆసుపత్రిలో చేరిన రిపోర్టర్
- స్వయంగా కలిసి క్షమాపణ చెప్పిన మోహన్ బాబు

తెలియజేశారు. చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత రిపోర్టర్ కుటుంబ సభ్యులతోనూ మోహన్ బాబు మాట్లాడారు. ఆ రోజు తన నివాసంలో జరిగిన ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు.




### ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల సర్వేలో అధికారులను

## పరుగులు పెట్టిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పనిలో పడింది. ఈ క్రమంలో తెలంగాణలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేసేందుకు రంగంలోకి దిగింది.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గుర్తింపు కోసం సర్వే కొనసాగుతుంది.

**ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల కోసం సర్వే**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే కోసం ఒక ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించిన విషయం తెలిసిందే. ఈ యాప్ ద్వారా అన్ని

- ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల కోసం సర్వే
- జిల్లాలలో అధికారులు ఉరుకులు పరుగులు
- ఒక్కొక్క సర్వేయర్ కనీసం 20 దరఖాస్తుల సర్వే

జిల్లాలలో సర్వే కొనసాగుతుంది. ఇప్పటికే ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేకు ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చి ఆ తరువాత సర్వే కొనసాగిస్తున్నారు.

మిగతా »»4లో

## వన్ నేషన్,వన్ ఎలక్షన్ బిల్లులపై సందిగ్ధత...
## రేపటి లిస్టు నుంచి తొలగింపు!




- సోమవారం లోక్‌సభ బిజినెస్ అజెండాలో కనిపించని బిల్లులు
- మోదీ సర్కారు ఊహించని నిర్ణయం
- ప్రస్తుత సమావేశాలకు మరో నాలుగు రోజులే సమయం

మిగతా »»4లో

## నేటి నుంచి
### తెలంగాణ అసెంబ్లీ...
### సభ ముందుకు రెండు బిల్లులు

4లో



### కూలగొట్టుడే తప్పా...
## ఒక్క ఇల్లయినా కట్టావా..?



**శాసనసభ / హైదరాబాద్ :** ఇళ్లను కూలగొడుతున్నాడే తప్పా..ఏడాదిగా కూల గొట్టుడే తప్ప ఒక్కటైనా కట్టావా..? రేవంత్ రెడ్డి అంటూ హరీశ్‌రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కేసీఆర్ క్రికెట్ ఫైనల్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుబంధును రేవంత్‌రెడ్డి బంద్ పెట్టిండని.. యాదవులకు గొర్రెలను బంద్ పెట్టిండని విమర్శించారు. హైడ్రాను తెచ్చి ఇళ్లను కూలగొడుతున్నడని.. ఏడాదిగా కూలగొట్టుడే తప్ప ఒక్కటైనా కట్టావా రేవంత్ రెడ్డి? అంటూ నిలదీశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి హిట్ వికెట్ అయిండు మండిపడ్డారు.దేవుండ్ల మీద ఒట్టు పెట్టి హిట్ వికెట్ అయిండని.. లగచర్లలో రైతులని జైలో పెట్టి హిట్ వికెట్ అయిపోయిండని..

మిగతా »»4లో

### ప్రధాని ప్రసంగం
## బోర్ కొట్టిందంటూ ప్రియాంక సెటైర్

- రెండు పీరియడ్లు మ్యాథ్స్ క్లాసే విన్నట్లు ఉందంటూ ఎద్దేవా
- ఒక్క కొత్త విషయమూ మోదీ ప్రస్తావించలేదని విమర్శ 4లో
- అమిత్ షా తల పట్టుకున్నాడన్న ప్రియాంకా గాంధీ



## స్ఫూర్తి

### దారులు

దారులు హఠాత్తుగా ఉనపళంగా
ఆకాశం నుంచి ఊడిపడవు
అవీ ఎందరెందరో స్వేద పాదముద్రలవీ
కాలం కరవాలం పట్టుకోని
ఎన్నో సార్లు యుద్ధంచేస్తే గానీ
సువర్ణపూరిత దారులు ఏర్పడవు

దారులంటే కేవలం దారులు కావవీ
మనిషీ మనుగడకై చేసే పోరాటాలు
పల్లేరుగాయలను బోండుమల్లేలుగా
ముళ్లకంపలను గోంగడి పరుపుగా
మార్చేయ గలవు దారులు
భవిషత్ వేలిగించే తారకలు
అవని అంధకారం రూపుమాపు సూర్యుళ్లు
మనిషీ సంకల్పవికల్పలే ఈ దారులు

అవహేళనలతో దగ్ధమయిన యదలో
స్వప్నాలను లిఖించుకుంటూపోతే
బద్ధలయ్యే అగ్నిపర్వత హృదయంలో
సరికోత్త దారులు స్ఫురించు

అనుకుంటాం గానీ దారులు
ఏర్పడటం అనుకున్నంత సులువుగాదు
అదీ ఎన్నో అనుభవాల సమీకరణాలు

ఎవరైతే ముళ్లబాటలలో సైతం
పూల దారిని కాంచుతాడో
వాడే ఈ భూమ్మీద చేరగనిరేఖలు గీస్తాడు

- ఐ.చిదానందం
చరవాణి - 8801444335

## అమెరికా పర్యటనకు కేసీఆర్



**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తొందరలో అమెరికాకు వెళ్ళబోతున్నారు.ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాని అంతకుముందు కాని కేసీఆర్ అమెరికా కు వెళ్ళిందిలేదు.పదేళ్ళ అధికారంలో ఉన్నపుడు ప్రభుత్వం తరపున విదేశాల్లో ఎక్కువగా పర్యటించింది కొడుకు,మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మాత్రమే. మామూలుగా అధికారంలో ఉన్నపుడు ముఖ్యమంత్రులు విదేశీప్రయాణాలు చేస్తుంటారు. అలాంటిది దానికి రివర్సులో ప్రధాన ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ అమెరికా పర్యటనకు వెళుతుండటం ఆశ్చర్యంగా ఉంది.

మిగతా »»4లో

## కుంభమేళా భక్తుల కోసం
## ప్రత్యేక ఏర్పాట్లు



**శాసనసభ / హైదరాబాద్ :** దేశం నుంచే కాకుండా పలు ఇతర దేశాల నుంచి కూడా భారీ సంఖ్యలో పాల్గొనే కుంభమేళాలో భక్తుల కోసం కేంద్ర తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు.

మిగతా »»4లో

### భూమిలేని పేదలకు..ప్రతి కుటుంబానికి
## రూ.12 వేలు ఇస్తాం



**శాసనసభ / హైదరాబాద్ :** బోనస్ ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నారని, పండిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం లేకుండానే గతములో కట్టిన ప్రాజెక్టుల తోటే ధాన్యం రికార్డు స్థాయిలో పండుతుందన్నారు. రైతులకు మేము చేసినంత గా ఎవ్వరూ చేయలేదని, మీరు రైతులను ఎంత మోసం చేశారో ప్రజలకు తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. ఏడాది కాలం లోనే 21 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశాం మీరు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే రైతుల రుణ మాఫీ చేశామని, దేశం లో ఏ రాష్ట్ర ములో ఇలా ఎన్ని కోట్లు రుణ మాఫీ చేసింది లేదన్నారు భట్టి విక్రమార్క. రైతు భరోసా 7600 కోట్లు వేశామని, మీ హయంలో మీరు బందు చేసిన పదేళ్లు బీఆర్ఎస్ కట్టనీ 1514 కోట్ల రూపాయల ఇన్స్యూరెన్స్ మేమే కట్టామన్నారు. 29,888 కోట్లు ఈ రాష్ట్రంలోని రైతులకి అందచేసామని,50,953 కోట్లు వ్యవసాయానికి రైతాంగం కోసం నేరుగా చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. ఇవన్నీ బీఆర్ఎస్ ఎప్పుడు చేయలేదని,పదేళ్లలో పంట నష్టంను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు.

మిగతా »»4లో

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

సోమవారం 16 డిసెంబర్ - 2024

## ఘనంగా మధు యాస్కి గౌడ్ జన్మదిన వేడుకలు బాల గ్రామ్ లో విద్యార్థులకు పండ్లు పంపిణీ

### టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు అంగోత్ వెంకటేష్



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 15) :** రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, తక్కలపల్లి తండా బాల గ్రామ్ లో ఘనంగా మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేద విద్యార్థులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు అంగోత్రి వెంకటేష్ నిర్వహించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆయన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు, పదవి ఉన్నా లేకున్నా, నిరంతరం ప్రజా సమస్యల పైన ఆయన దృష్టి , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ఇప్పటికీ ఆదర్శంగా ఉన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మరిన్ని పదవులు చేపట్టాలని నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాలగ్రామ్ సంస్థ డైరెక్టర్ థామస్ జార్జ్, మాజీ సర్పంచ్ రామావత్ మోతి రామ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, శివ ప్రసాద్ రెడ్డి, రమావత్ రాజేందర్, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఆదర్శం

### విగ్రహం నిర్మాణానికి 1 లక్ష రూ,ఆర్థిక సాయం అందజేత కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పట్టు శ్రీనివాస్



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 15) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధిలో మాల్ లో అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్ట శ్రీనివాస్ 1.16 లక్షలు ఆర్థిక సాయం అందించారు. అంబేద్కర్ విగ్రహానికి దాతల సహకారంతో నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, అంబేద్కర్ కమిటీ సభ్యులు మంద లింగం, ఉపాధ్యక్షులు చిన్నోల్ల యాదయ్య, పూలే జంగయ్య, గడ్డమీది యాదయ్య, నల్లవెల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఊరెళ్లింది.. హృదయాలను పిండేస్తున్న రేవతి కూతురుబీ బన్నీ.. ఈ బాధ తీరేదెలా!



**శాసనసభ / హైదరాబాద్ :** పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే.అయితే ఆ ఘటనలోనే రేవతి కుమారుడు శ్రీ తేజ కూడా తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు. ప్రస్తుతం అతనికి ఆసుపత్రిలో వైద్యం కొనసాగుతుంది. గత 12 రోజులుగా ఆసుపత్రి బెడ్ పైన శ్రీ తేజ మృత్యువుతో పోరాటం చేస్తున్నాడు.**రేవతి కుటుంబంలో విషాదం** ఇదిలా ఉంటే ఈ ఘటనతో అల్లు అర్జున్ ను అరెస్టు చేయడం, ఆపై ఆయనను కోర్టుకు తరలించడంతో కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించడం, అనంతరం హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ బయటకు వచ్చారు. ఇదిలా ఉంటే రేవతి కుటుంబంలో విషాదం మాత్రం ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేస్తుంది.**చావు బతుకుల మధ్య శ్రీ తేజ, అయోమయంలో శాన్విక** దిల్ సుఖ్ నగర్ లో ఎంతో సంతోషంగా భార్యాభర్త ఇద్దరు పిల్లలతో సంతోషంగా జీవించింది రేవతి కుటుంబం. కొడుకు సంతోషం కోసం అల్లు అర్జున్ సినిమా పుష్ప 2 బెనిఫిట్ షో కి వెళ్లడం అక్కడ ఊహించని విధంగా జరిగిన తొక్కిసలాటలో ఆమె చనిపోవడం తో వారి జీవితమే మారిపోయింది. ఓవైపు చావుతో శ్రీ తేజ ఆసుపత్రిలో పోరాటం చేస్తుంటే మరోవైపు రేవతి ఏడు సంవత్సరాల కుమార్తె శాన్విక అసలు ఏం జరిగిందో అర్థం కాని గందరగోళం లో ఉంది.**అమ్మ ఊరెళ్ళింది అంటున్న చిన్నారి** తన తల్లి ఊరికి వెళ్లిందని, మళ్ళీ తిరిగి రాదనీ, తన అన్న ఆసుపత్రిలో ఉన్నాడని, ఆసుపత్రి నుంచి అన్న తిరిగి వచ్చిన తర్వాత ఇద్దరం కలిసి స్కూల్ కి వెళతామని శాన్విక చెబుతుంది. తన అన్న ఆసుపత్రి నుంచి నెల రోజుల్లో ఇంటికి వస్తాడని చెబుతుంది . అది విన్నవారి హృదయం ఒక్కసారిగా బాధకు గురవుతుంది. అమ్మ రోజు తనకు, అన్నయ్యకు అన్నం తినిపించేదని, బాగా చదువుకోవాలని చెప్పేదని శాన్విక చెబుతుంది.**చిన్నారుల జీవితంలో విషాదం మిగిల్చిన అల్లు అర్జున్ సినిమా** శాన్వికకు, శ్రీ తేజకు అల్లు అర్జున్ సినిమా జీవితంలో ఊహించని విషాదాన్ని మిగిల్చింది. తల్లి లేక అనాథలైన ఈ చిన్నారులకు ఏం చేసినా అల్లు అర్జున్ గానీ, ఆ రోజు తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన ఎవరు ఆ లోటును తీర్చలేరు. ఇక తాజా పరిణామాలతో ఆ కుటుంబం పరిస్థితి ఏమిటి అన్నది ప్రతి ఒక్కరిని ఆలోచించేలా చేస్తుంది.

**రేవతి కుటుంబం కోసం ఏం చేసినా తక్కువే** ఇదిలా ఉంటే అల్లు అర్జున్ ఆ కుటుంబానికి అండగా నిలుస్తానని 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని అన్ని రకాలుగా సహకారాన్ని అందిస్తానని చెప్పారు. పుష్ప సినిమా టీం కూడా కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించింది. ఇది ఇలా ఉంటే ఈ ప్రస్తుతం శ్రీ తేజ ఆరోగ్య పరిస్థితి పైన పలువురు ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడుతున్నారు. శ్రీ తేజ త్వరగా కోలుకోవాలని, ఆ కుటుంబం ఈ బాధ నుండి త్వరగా బయటకు రావాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తున్నారు.

## వికాస సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

- ఎదిగితే దేశం పురోగతి సాధిస్తుంది.
- రాష్ట్ర హైకోర్టు జడ్జి మాధవి దేవి





**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 15 :** జహీరాబాద్ సమీపంలోని పస్తాపూర్ ఎస్వీ కళ్యాణ మండపంలో ఆదివారం వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై కోర్టు న్యాయమూర్తి మాధవి దేవి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో వికాస సంస్థ వారు మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లను,సర్టిఫికెట్లను పంపిణీ చేయడం అభినంద నీయం అన్నారు.మహిళలు తమకంటూ ప్రాధాన్యతను చాటుకుంటున్నారని అన్నారు. మహిళలు అక్షరాస్యులు గా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారో ఆ దేశం పురోగతి చెందుతుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా తమ ముందుకు వచ్చిందని తెలిపారు.ఏ దేశంలోనైతే మహిళలు గౌరవించబడుతారో ఆ దేశం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందు తుందని చరిత్ర తెలుపుతుందని అన్నారు. వికాస సంస్థ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొదటి దశలో 180 మంది మహిళలకు రెండు నెలల పాటు కుట్టు శిక్షణ నందు శిక్షణ ఇప్పించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరుగుతుంది. త్వరలోనే మరో రెండు బ్యాచులను కూడా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## సాయి సన్నిధిలో ఘనంగా శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 15 :** మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా,శ్రీ దత్తాత్రేయ స్వామి వార్ల విగ్రహాలకు పంచామృతాభిషేకం,పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వారి వ్రతాలను ఆచరించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ,పావని దంపతులు,ప్రధాన కార్యదర్శి కొమ్మరిశెట్టి వెంకటయ్య,చంద్రకళ దంపతులు, కోశాధి కారి పూరే కృష్ణయ్య దంపతులు, కమిటి సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అసమర్థ రేవంత్ పాలనలో తెలంగాణ తిరోగమనం



**శాసనసభ / హైదరాబాద్ :** పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుతంగా పురోగమించిందని.. అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో నేడు అన్ని రంగాల్లో తిరోగమిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని.. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాక ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయన్నారు. కానీ, తెలంగాణలో రిజిస్ట్రేషన్లు తగ్గి,ఆదాయం తిరోగమనంలో ఉందన్నారు.మన పొరుగున ఉన్న అయిదు రాష్ట్రాలు ఈ ఏడాది రవాణా శాఖ ఆదాయంలో 8 నుంచి 32శాతం వృద్ధిని నమోదు చేస్తే.. తెలంగాణ ఒక్కటే గత ఏడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేయడం రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకే పూర్తి సమయం కేటాయిస్తే ఫలితాలు ఇలా కాక మరెలా ఉంటాయి? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సర్కారు తీరుపై ఆయన మండిపడ్డారు.

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస.. వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి



**శాసనసభ / హైదరాబాద్:** మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. శనివారం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి చెందారు. వారిలో ఇద్దరు బీహార్‌కు చెందిన కూలీలు ఉన్నాయి. అంతేకాకుండా.. ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాదిని పోలీసులు హతమార్చారు. శనివారం సాయంత్రం కక్చింగ్ జిల్లాలో ఇద్దరు కార్మికులను కాల్చి చంపారు. మృతులు 18 ఏళ్ల సునీలాల్ కుమార్, 17 ఏళ్ల దశరత్ కుమార్‌గా గుర్తించారు. వారు బీహార్ రాష్ట్రం గోపాల్‌గంజ్ జిల్లాలోని రాజ్‌వాహి గ్రామ నివాసులు. కాగా.. యువకులిద్దరూ కక్చింగ్‌లోని మెయిటీ ఆధిపత్య ప్రాంతంలో నివసిస్తున్నారు. కక్చింగ్-వాబగై రోడ్డులోని పంచాయతీ కార్యాలయం సమీపంలో సాయంత్రం 5:20 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు వారిని కాల్చేశారు.కార్మికులపై దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. మణిపూర్‌లో మైతేయి, కుకీ వర్గాల మధ్య జరుగుతున్న కుల ఘర్షణల కారణంగానే వారిని హతమార్చినట్లు తెలుస్తోంది. మణిపూర్ పోలీసు కమాండోలు తౌబల్ జిల్లాలోని సలుంగ్‌ఫామ్ మానింగ్ లేకై వద్ద అనుమానిత ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాదిని హతమార్చారు. మరో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మృతి చెందిన ఉగ్రవాదిని 16 ఏళ్ల లైష్రామ్ ప్రియమ్ అలియాస్ లోక్‌తక్‌గా గుర్తించారు. అతను నిషేధిత సంస్థ PREPAK సభ్యుడు. ఆ ప్రాంతంలో సాయుధులు ఉన్నట్లు పోలీసులకు నిఘా వర్గాల సమాచారం అందింది. దీంతో.. ఉదయం 9:30 గంటలకు సలుంగ్‌ఫామ్ హైస్కూల్ సమీపంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎన్‌కౌంటర్‌లో ప్రియమ్‌ను కాల్చి.. అనంతరం ఇంఫాల్‌లోని రాజ్ మెడిసిటీ ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించాడు.అతని వద్ద నుంచి పోలీసులు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మూడు INSAS రైఫిల్స్, SLIR రైఫిల్, 303 రైఫిల్, MOGH రైఫిల్, అనేక మ్యాగజైన్లు.. మందుగుండు సామగ్రి ఉన్నాయి. నాలుగు చక్రాల వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు.. కుకీ మిలిటెంట్ల దాడుల నుంచి గ్రామాలను రక్షించేందుకు మూడు నెలల క్రితం తన కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడని ప్రియమ్ తల్లి లైష్రామ్ గీత్మాల తెలిపారు. ప్రియం హైస్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్షకు సిద్ధమవుతున్నాడని ఆమె చెప్పింది. "ఈ సంక్షోభం అంతం కావాలి. హింస ఆగకపోతే, ఈ రోజు నేను అనుభవిస్తున్న అదే బాధను చాలా కుటుంబాలు అనుభవిస్తాయి" ప్రియమ్ తల్లి అన్నారు.

## జాతీయ లోక్ - అదాలత్ లో 8729 కేసులు పరిష్కారం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలియజేయడం జరిగింది



**చండూర్ డిసెంబర్ 15 (శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, జిల్లా వ్యాప్తంగా 8729 కేసులు పరిష్కారం అయినట్టు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేసీఆర్ అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మరవరు..

### బహిరంగ లేఖలో మహేశ్‌కుమార్ గౌడ్




**శాసనసభ / హైదరాబాద్ :** భారాస అధినేత కేసీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. ఏడాదిలో 54 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు అందులో పేర్కొన్నారు.భారాస కుట్రలను తిప్పికొట్టి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించినట్లు చెప్పారు. ఖరీఫ్‌లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి తమ ప్రభుత్వ ఘనత అని చెప్పారు."మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని.. అప్పుతో మాకు అప్పగించింది వాస్తవం కాదా? ఉద్యమ సమయంలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక మీ కుటుంబ సభ్యులకే ఉపాధి వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు మీకు ఏటీఎంలా మారిందన్నది అక్షర సత్యం. 25 లక్షల రైతులకు రుణమాఫీ చేయడం గర్వంగా భావిస్తున్నాం. మూసీ పునరుజ్జీవంలో అవినీతి ఉందని కేటీఆర్ గగ్గోలు పెడుతున్నారు. మూసీ పునరుజ్జీవం డీపీఆర్ కోసం రూ.150 కోట్లే ఖర్చు చేశాం. మూసీ కోసం అదనంగా వ్యయం చేయలేదని మీరు గుర్తించాలి. రాష్ట్రానికి పదేళ్లు అధికారిక గీతం లేకుండా చేశారు. మా పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నది మీరు తెలుసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకుల చెవాకులు మానుకోవాలి. ముఖ్యంగా కేటీఆర్, హరీశ్‌రావు, కవితను కేసీఆర్ అదుపులో పెట్టాలి.భారాస పదేళ్ల పాలనలో తెలంగాణ వెనుకబాటుకు గురైంది. తెలంగాణ భావోద్వేగంతో 2 సార్లు భారాస అధికారంలోకి వచ్చింది. పదేళ్ల గడీల పాలనలో ప్రజలకు కన్నీరు మిగిల్చారు. భారాస హయాంలో అవినీతికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఓడిపోయినా మీ పార్టీ నేతల్లో మార్పు రాలేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారు. తగిన సమయంలో ప్రజలు మీకు బుద్ధి చెప్తారు. దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మాట తప్పారు. నీళ్లు నిధులు, నియామకాల నినాదంతో రాష్ట్రం సాధించుకున్నాం. కేసీఆర్ పీఠం ఎక్కి మాయమాటలతో పాలన సాగించారు. అధికారం చేపట్టగానే కుటుంబ పాలన సాగించారు. రాష్ట్రాన్ని మీ కుటుంబ సభ్యుల కబంధ హస్తాల్లో బంధించారు. మీరు చేసిన అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మరవరు" అని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు.

## నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను



**శాసనసభ / హైదరాబాద్ :** నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఇవాళ కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..నాకు పార్టీ నాయకత్వం పెద్ద బాధ్యతలు అప్పగించిందని,ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ప్రయత్నిస్తు న్నా అని ఆయన వ్యాఖ్యానించారు. నాకు పార్టీ పగ్గాలు అప్పగిస్తారనేది ఊహాగానాలే అని ఆయన వ్యాఖ్యానించారు.కొన్ని శక్తులు ఇలాంటి ప్రచారం చేసి నాకు, పార్టీకి నష్టం కలిగించేలా కుట్రలు చేస్తున్నాయని, పార్టీ అధ్యక్ష పదవి నియామకంపై హైకమాండ్ ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు బండి సంజయ్. బీజేపీలో సమిష్టి నిర్ణయం తీసుకున్నాకే అధ్యక్ష పదవిపై ప్రకటన చేస్తారని, హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ విషయంలో మీడియా సహకరించాలని చేతులెత్తి జోడిస్తున్నా అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## పోలీసుల చేతుల్లోకి 'అన్నపూర్ణ స్టూడియో'



**శాసనసభ / హైదరాబాద్:** హైదరాబాద్ పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. హీరో అక్కినేని నాగార్జునకు చెందిన అన్నపూర్ణ స్టూడియోకు నాలుగు వైపుల కంచెను ఏర్పాటు చేశారు. తెలుగు బిగ్ బాస్ సీజన్ నాగార్జునకు చెందిన అన్నపూర్ణ స్టూడియోలో జరుగుతున్న సంగతి తెలిసిందే.దీనిలో భాగంగానే తెలుగు బిగ్ బాస్ 8వ సీజన్‌కు సంబంధించిన ఫైనల్ ఎపిసోడ్ ఆదివారం జరగనుంది. ఈక్రమంలోనే ముందస్తు జాగ్రత్తగా జూబ్లీహిల్స్ అన్నపూర్ణ స్టూడియో ఏడెకరాల నలువైపులా బారికేడ్లను జూబ్లీహిల్స్ పోలీసులు ఏర్పాటు చేశారు.ఇందిరా నగర్, కృష్ణా నగర్ నుంచి అన్నపూర్ణ స్టూడియో వద్దకు వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు.ఎలాంటి న్యూసెన్స్ జరిగినా బాధ్యత మీదే అంటూ బిగ్ బాస్ నిర్వాహకులకు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల అల్లు అర్జున్ విషయంలో పెద్ద వివాదం జరిగిన సంగతి తెలిసిందే.ఆయన నటించిన 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షో రోజున ఎటువంటి సమాచారం లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లడంతో అక్కడ భారీ జనసందోహం ఏర్పడింది. ఈక్రమంలో ఓ మహిళ మరణించారు. ఓ బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో అల్లు అర్జున్‌ను శుక్రవారం చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ పరిణామాల నేపథ్యంలోనే ముందస్తు జాగ్రత్తగా పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.

# పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారు : హరీశ్‌రావు



**శాసనసభ / హైదరాబాద్ :** పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటమన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు.చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉర్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారనన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు.గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్ధిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.

# వికారాబాద్ అంటే పప్పు దినుసులకు పెట్టింది పేరు




**శాసనసభ / హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఆలయ పాలక వర్గం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పరిగి ,కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీతక్క మాట్లాడుతూ రైతు వ్యవసాయ మానేస్తే కుక్కకు కూడా అన్నం దొరకదని అన్నారు. అదేవిధంగా పేదింటి బిడ్డలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సన్న వడ్లుకు బోనస్ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.. ఆహర ధాన్యాలను పెంచాలని ఫామాయిల్ పెంచాలి వికారాబాద్ అంటే పప్పు దినుసులకు పెట్టింది పేరు అని రైతేరాజు అని అన్నారు. రైతన్నలకోసం మార్కెట్ కమిటి న్యాయం గా పనిచెయ్యలి దళారుకు అవకాశం ఇవ్వకూడదని అభివృద్ధిలో మరో నాలుగు సంవత్సరాల్లో అభీవృద్ధి చేదుతుందని అని అన్నారు.నీటి వనరులు లేవు నిటి వనరులు పెంచే అవకాశం చెక్ డ్యాములు నిర్మిస్తాం అని సీతక్క అన్నారు.తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 300 కోట్లు వ్యవసాయ శాఖ నుంచి వచ్చినట్లు మూడు విడుతలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ రెండు మార్కెట్ కమిటీ ప్రమణ స్వీకారాలు చేయించడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు.వాగ్దానాలు అన్ని ఒకటిఒకటిగా నెరవేరుస్తు వస్తున్నా ముఖ్యమంత్రి. గత 7625 కోట్లు రాబోయో రోజుల్లో రైతుబరోసా ఇస్తాం సోయా సన్ ఫ్లవర్ లతో అదుకొంటుంది. వ్యవసాయ పనిముట్లు సస్బిడిలతో ఇస్తాం డ్రోన్లు కూడా సబ్సిడీలో ఇస్తాం, ప్రతో ఒకరికి రెండు చీరలు ఇస్తాం మార్కెట్ కమిటీ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ ఫాం ఏర్పాట్లు చేసుకొండి. ఒక్కపంటా ఒక్క సారీ వేస్తే 100 సంవత్సరాల వరకు వస్తుంది. హైద్రాబాద్ కు దగ్గర గా పెద్దా మార్కెట్ యార్డును ఏర్పాటు చేస్తున్నారు ముఖ్యమంత్రి. కోల్డ్ స్టోరేజ్ లు కావాలన్నారు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు 50 వేల కోట్లు రైతులకోసం ఖర్చు పెడుతున్నాం.అన్ని పంటల్లి రాష్ట్రం ముందంజల్లో ఉంది.వడ్లు పండించడంలో దేశలో ముందుందన్నారు.చదుకున్నోడికన్న రైతు సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ జీతంకన్నా ఫాం ఆయిల్తో నెలకు లక్ష సంపాదించొచ్చు సాఫ్టవేర్ మానేసి తమ పెద్దల భూముల లో పంటలు పండిస్తున్నారు. ఏది పండించిన హైద్రాబాద్ కు సరిపోదు అని అన్నారు. ఏ పంటా చూసిన ఏ పాలు తాగిన కల్తీ అన్నారు సొంతంగా వ్యవసాయం చేసుకొని బ్రతక వచ్చు అన్నారు .పూరుగు మందులు లేకుండా పంటలు పండిస్తే ప్రపంచంలో ముందుంటాం అన్నారు. మార్కెట్ కమిటీ ఆవరణలో కొన్ని పనులు అడిగారు అన్నికూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెల్లి నెరవేరుస్తా అన్నారు.

# పిసిసి నూతన కార్యవర్గంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు?



**శాసనసభ / హైదరాబాద్ :** పిసిసి నూతన కార్యవర్గంలో ఎంపిలు,ఎమ్మెల్యేలకు కూడా అవకాశం కల్పించనున్నట్టుగా తెలిసింది. మంత్రివర్గ విస్తరణలో చోటుదక్కని అసంతృప్తులకు ఈ కార్యవర్గంలో చోటుదక్కవచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.ఇప్పటికే ఈ విషయమై చర్చ జరుగుతున్నట్టుగా తెలిసింది. మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కే వారి పేర్లు ఫైనల్ అయితే మిగతా వారి పేర్లను పిసిసి కార్యవర్గంలోకి తీసుకోవాలని టిపిసిసి భావిస్తున్నట్టుగా తెలిసింది. పదవుల ఎంపికలో పార్టీ, ప్రభుత్వం పెద్దల నుంచి ఇప్పటికే పిసిసి అధ్యక్షుడి ఒత్తిడి ఎక్కువ అయినట్టుగా తెలిసింది. తమ అనుచరులకు పదవులు ఇప్పించే విషయంలో పిసిసిపై ఒత్తిడి తెస్తున్నట్టుగా సమాచారం. రాష్ట్రస్థాయి పోస్టు నుంచి జిల్లా పోస్టుల వరకు ఇదే పరిస్థితి నెలకొందని, అయితే ఈ సారి పనిచేసే నేతలకే పదవులు ఇవ్వాలని ఏఐసిసి ఆదేశించడంతో ఆ దిశగా టిపిసిసి తీవ్రమైన కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది.

**అన్ని జిల్లాలు, కులాలకు**

ఇప్పటికే అధిష్టానంతో సిఎం, డిప్యూటీ సిఎం మంత్రివర్గ విస్తరణపై పలు దఫాలుగా చర్చించిన నేపథ్యంలో త్వరలోనే మరోసారి పిసిసి అధ్యక్షుడు, సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టిలతో భేటీ అయ్యి పిసిసి పునర్ వ్యవస్థీకరణను జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే పలువురి పేర్లతో పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూర్పు చేసినట్టుగా తెలిసింది. అయితే, మంత్రివర్గ విస్తరణ తరువాత పూర్తిస్థాయి మార్పులు, చేర్పులు చేసి కార్యవర్గాన్ని ప్రకటించాలని పిసిసి అధ్యక్షుడు భావిస్తున్నట్టుగా సమాచారం. అయితే పిసిసి నూతన కార్యవర్గానికి సంబంధించి అధ్యక్షుడు తన మార్కు ఉండేలా, తన అనుచరులు ఉండేలా ప్లాన్ చేసుకున్నట్టుగా తెలిసింది. దీంతోపాటు అన్ని జిల్లాలు, అన్ని కులాలకు కూడా అవకాశం కల్పించాలని, బిసిలకు మాత్రం కొంతమేర ప్రాధాన్యత పెంచాలని ఆయన ఆలోచనగా సమాచారం.

**ఎంపిలు, ఎమ్మెల్యేలకు అవకాశాలు**

ప్రజల్లో పార్టీ తరపున తమ గళాన్ని తీసుకెళ్లే వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని టిపిసిసి నిర్ణయించినట్టుగా సమాచారం.ఈ నేపథ్యంలోనే ఎంపిలకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా, ఎమ్మెల్యేలకు పార్టీలో స్పోక్స్ పర్సన్లుగా అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ఇప్పటికే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారు పార్టీలో తగ్గిపోయారు. దీంతోపాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలోనూ పలువురు ప్రజాప్రతినిధులు వెనుకంజలో ఉన్నారు.ఈ విషయమై ఇప్పటికే అధిష్టానానికి సైతం ఓ నివేదిక అందినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే చురుగ్గా ఉండే ప్రజా ప్రతినిధులకు నిరంతరం ప్రజలతో మమేకయ్యే వారికి పార్టీలో ముఖ్యమైన పదవులను కేటాయించాలని అధిష్టానం ఇప్పటికే టిపిసిసి సూచించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే సంవత్సరకాలంగా పార్టీలో చురుగ్గా ఉన్న ప్రజా ప్రతినిధుల పేర్లు సైతం అధిష్టానం సేకరించిందని ముందుగా వారికి టిపిసిసిలో అధిక ప్రాధాన్యత ఉన్న పోస్టులు దక్కవచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**గాంధీభవన్ నుంచి జిల్లా స్థాయిలో కమిటీలకు చోటు**

రానున్న రోజుల్లో గాంధీభవన్ నుంచి జిల్లా స్థాయిలో కమిటీలను ప్రకటించాలని ఏఐసిసి భావిస్తోంది. దీంతో పాటు పార్టీకి సంబంధించిన నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్నారు. వివిధ కమిటీల్లో దాదాపు రెండు వందల మంది నేతలకు పార్టీ పదవులు లభించనున్నాయి. వైస్ ప్రెసిడెంట్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, జనరల్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, ఆఫీస్ బేరర్లు, ఆర్గనైజేషన్ మెంబర్లు, పార్టీ ఫ్రంట్ లైన్ ఆర్గనైజేషన్స్ మెంబర్లు, జిల్లా అధ్యక్ష పదవులు భర్తీ కానున్నాయి. ఈ భర్తీలో భాగంగా వివిధ సామాజిక వర్గాలకు చోటు కల్పించాలని పిసిసి అధ్యక్షుడు భావిస్తున్నారు.

**డిసిసి పనితీరుపై నివేదిక**

ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూర్పుపై పిసిసి అధ్యక్షుడు ఫోకస్ పెట్టినట్టుగా తెలిసింది. హైదరాబాద్,సికింద్రాబాద్,ఖైరతాబాద్,మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో సమర్థవంతమైన వ్యక్తులను ఎంపిక చేయాలని పిసిసి భావిస్తున్నట్టుగా సమాచారం. ఇందులో కొందరి డిసిసిల పనితీరు కొంతవరకు మెరుగ్గా ఉన్నప్పటికీ, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచిస్తున్నట్టుగా తెలిసింది. నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉండేవారిని ఆయా పదవులకు ఎంపిక చేయాలని ఇప్పటికే డిసిసి అధ్యక్షులుగా కొనసాగుతున్న వారి పనితీరు సర్వే నివేదిక అధిష్టానానికి పిసిసి పంపించిందని, అధిష్టానం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా వారిని మార్చాలని పిసిసి ఆలోచనగా తెలుస్తోంది. అయితే ఏఐసిసి ఇచ్చే ఫైనల్ జాబితా ఆధారంగా రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఈ బాధ్యతలను అప్పగించాలని పిసిసి యోచిస్తున్నట్టుగా సమాచారం.

# రేవంత్ సర్కారు ఆదేశాలను ధిక్కరించి.. ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు కవిత భూమిపూజ



**శాసనసభ / హైదరాబాద్:** రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి వచ్చిన కవితకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్‌లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని.. ధైర్యాన్ని నింపిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని ప్రకటించారు.



**కస్తూర్బా పాఠశాల సందర్శన**

సారంగాపూర్‌లోని కస్తూర్బా పాఠశాలను కవిత సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలకు పెంచిన డైట్‌చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తం గా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారన్నారు. పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు. సర్వశిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.



**సంజయ్ పార్టీ మారినా ప్రజలు కేసీఆర్‌తోనే..**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన కవిత స్పందించారు. సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్‌తో బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్‌ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుంజుకొన్న ఎఫ్‌పీఐల పెట్టుబడులు.. రెండు వారాల్లో మార్కెట్లోకి ₹22,766 కోట్లు



అమెరికా ఫెడ్‌రల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో విదేశీ పెట్టుబడుదారులు తిరిగి తమ ఇన్వెస్ట్‌మెంట్లను భారత్‌కు తరలించారు.క్రమంగా తమ పెట్టుబడులను దేశీయ ఈక్విటీల వైపు మళ్లించారు. డిసెంబర్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఏకంగా రూ.22,766 కోట్లను మార్కెట్లోకి తీసుకొచ్చినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.నవంబర్‌లో పెద్ద ఎత్తున అమ్మకాలు జరిపిన విదేశీ పోర్ట్ ఫోలియో మదుపర్లు (FPI).. క్రమంగా తమ కొనుగోళ్లు పెంచుతున్నారు. భారత్ మార్కెట్‌పై గణనీయమైన అంచనాల నేపథ్యంలో సెప్టెంబర్‌లో రూ.57,724 కోట్ల నిధుల్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. తర్వాత అంతర్జాతీయ ప్రతికూల అంశాల కారణంగా క్రమంగా విక్రయాలు మొదలుపెట్టారు. అక్టోబర్‌లో రూ.94,017 కోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నారు. నవంబర్‌లో నికరంగా రూ.21,612 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ఇక డిసెంబర్‌లో కేవలం రెండు వారాల్లోనే రూ.22,766 కోట్లను మార్కెట్లోకి చొప్పించారు. ఇది దేశీయ ఆర్థిక అవకాశాలపై పెరుగుతున్న విశ్వాసాన్ని చూపుతోంది.

**24 గంటల ట్రేడింగ్‌కు వేళాయెరా!**

ట్రంప్ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న విధి విధానాలు, వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ పరిణామాలు..ఈ అంశాలన్నీ దేశీయ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ పెట్టుబడుల ప్రవాహంపై ప్రభావం చూపుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. దీంతో పాటు భారతీయ కంపెనీల మూడో త్రైమాసిక ఆదాయాలు,పనితీరు.. పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు. ఆర్‌బీఐ (RBI) క్యాష్ రిజర్వ్ రేషియో (CRR)ని తగ్గించడంకూడాపెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను బలపరిచిందన్నారు.

# శిల్పారామంలో ఈ క్రాఫ్ట్ మేళ.. ప్రారంభించిన మంత్రి తుమ్మల



**శాసనసభ / హైదరాబాద్ :** మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా , నేషనల్ జ్యూట్ బోర్డు వారి సౌజన్యంతో ఈ క్రాఫ్ట్ మేళను నిర్వహించడం జరుగుతున్నది.ఈ మేళాకు హ్యాండ్లూమ్స్ & టెక్స్టైల్స్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అతిధులుగా విచ్చేసి మేళాను ప్రారంభించారు. శిల్పారామంలో ఉన్న చేనేత కళాకారుల ఉత్పత్తులను సందర్శించారు. శిల్పారామం లో ని బృందావనం ను తిలకించారు. ఈ క్రాఫ్ట్ మేళ ను ప్రతి సంవత్సరం డిసెంబర్ 15 నుండి 31st వరకు నిర్వహించుకుంటున్నం. ఈ క్రాఫ్ట్ మేళను గత 30 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది. దేశ వ్యాప్తంగా 20 రాష్టాల నుండి వచ్చిన చేనేత కళాకారులూ వారి ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుంది.చేనేత ఉత్పత్తులకి సంబంధించి వంద స్టాల్స్, జ్యూట్ ఉత్పత్తులకు సంబంధించి 31 స్టాల్స్, శిల్పారామం ఆధ్వర్యం లో చేనేత హస్తకళలు, వూడ్కార్వింగ్, టెర్రకోట మొదలైన ఉత్పత్తులకు సంబంధించి 300 పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మేళాలో గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి, నారాయణపేట, కోట డోరియా, చెందేరి జాంధానీ,పైతాని, పటోళ్ల చీరలు, కాటన్ అద్దకం చీరలు, చెద్దర్లు, వరంగల్ కార్పెట్లు , పష్మీనా శాలువాలు , శ్రీకాళహస్తి చెక్క విగ్రహాలు, జ్యూట్ బ్యాగ్లు, మట్టి కుండలు, మొదలైనవి అమ్మకానికి ప్రదర్శించడం జరుగుతుంది. ఈసారి రాష్ట్ర కళాకారులే కాకుండా విదేశాలలో నుండి భారతీయ కళలను నేర్చుకుంటున్న దుబాయ్, కెనడా, మొదలైన దేశాలనుండి కళాకారులూ పాల్గొంటున్నారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు వివిధ రాష్ట్రాల నుండి జానపద కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేసారు. జంట నగరాల ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని శిల్పారామం లో నిర్వహిస్తున్న ఈ ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ ను జయప్రదం చేయాలనీ కోరుతున్నాను.

# గ్రూప్ 2 పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్‌తో పట్టుబడ్డ అభ్యర్థి



**శాసనసభ / హైదరాబాద్:** గ్రూప్-2 పరీక్షకు హాజరైన ఓ అభ్యర్థి మొబైల్ ఫోన్‌తో పట్టుబడ్డాడు. ఈ సంఘటన వికారాబాద్‌లోని శ్రీ సాయి డెంటల్ కాలేజ్ పరీక్షా కేంద్రంలో జరిగింది.పరీక్షా ప్రారంభానికి ముందే ఓ అభ్యర్థి ఫోల్డెడ్ మొబైల్ ఫోన్‌ను లో దుస్తుల్లో పెట్టుకుని వచ్చాడు. అనుమానం రావడంతో ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ అతడిని చెక్ చేశాడు. ఆ అభ్యర్థి ఫోన్ దొరకడంతో పరీక్ష రాయనివ్వకుండా అతడిని పోలీసులకు అప్పగించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు మేరకు, మాల్ ప్రాక్టీస్ యాక్ట్ కింద అతనిపై చర్యలు ఉంటాయని పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్కొంది.ఇదిలా ఉండగా.. గ్రూప్-2 విద్యార్థులకు ఒక్క నిమిషం నిబంధనం కొంపముంచింది. నిమిషం నిబంధనతో కొందరు అభ్యర్థులు పరీక్షకు దూరమయ్యారు. తెలంగాణలో ఇవాళ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. మొదటి రోజు మొదటి పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. అయితే కొందరు అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేకపోయారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి వెళ్లవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అయితే సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోకపోవడంతో కొందరు అభ్యర్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు.

శాసనసభ

సోమవారం 16 డిసెంబర్ - 2024

# తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ కన్నుమూత



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ఈరోజు ఉదయం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు.చికిత్స పొందుతుండగానే ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. తబలా మ్యాస్ట్రోగా ప్రఖ్యాతిగాంచిన జాకీర్ హుస్సేన్ 1951 మార్చి 9న ముంబయిలో జన్మించారు. ప్రముఖ తబలా వాయిద్యకారుడు అల్లారఖా పెద్ద కుమారుడైన జాకీర్‌హుస్సేన్ చిన్నప్పటి నుంచే తండ్రి బాటలో నడిచారు. ఈ క్రమంలో హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తనదైన ముద్ర వేశారు.1990లో సంగీత్‌నాటక అకాడమీ అవార్డు, 2009లో గ్రామీ పురస్కారం అందుకున్నారు. 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌తో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను గౌరవించింది. జాకీర్ హుస్సేన్ భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొత్తంగా ఐదు గ్రామీ అవార్డులు గెలుచుకున్న ఆయన.. ఈ ఏడాది ప్రారంభంలో 66వ గ్రామీ అవార్డుల్లో మూడింటిని కైవసం చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో.. మన దేశంతోపాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు.లెజెండరీ తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ అకాల మరణం పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. జాకీర్ హుస్సేన్ మరణంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. భారతీయ శాస్త్రీయ సంగీతానికి, అంతర్జాతీయ మ్యూజిక్‌కు వారధిగా నిలిచిన లెజెండరీ తబలా విద్వాంసుడంటూ కొనియాడారు. ఆయన మరణం యావత్ భారతావనికి తీరని లోటన్నారు. జాకీర్ రిథమ్స్ కేవలం సంగీతం కాదు.. సంస్కృతులను ఏకం చేసే హృదయ స్పందనగా అభివర్ణించారు. 'మీ వారసత్వం సజీవంగా ఉంటుంది ఉస్తాద్ జీ' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.జాకీర్ హుస్సేన్ మరణం తనను తీవ్ర షాక్‌కు గురిచేసిందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. లెజెండరీ తబలా విద్వాంసుడి మరణం భారత్‌కే కాదు.. యావత్ ప్రపంచానికే తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మరణం పట్ల భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన సంగీతం ఎప్పటికీ హృదయాల్లో ప్రతిధ్వనిస్తుంటుందని పేర్కొన్నారు. జాకీర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు.జాకీర్ హుస్సేన్ మరణంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంగీత ప్రపంచంలో ఆయన లేని లోటు భర్తీ చేయలేనిదన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.జాకీర్ హుస్సేన్ మరణవార్త తనను తీవ్రంగా బాధించిందని మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ అన్నారు. సంగీత ప్రపంచానికి ఈరోజు విషాదకరమైనదిగా పేర్కొన్నారు.

# మహిళలకు అనేక రకాల ఉపాధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం

**శాసనసభ / హైదరాబాద్ :** సికింద్రాబాద్ మోండా మార్కెట్ డివిజన్‌లో జేసిఐ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు ఉచితంగా 100 కుట్టు మిషన్ యంత్రాలను పంపిణీ చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 100 కుట్టు మిషన్లు అందజేయడం జరిగిందని, గత కొన్నేండ్ల క్రితం నేను అంబర్ పేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించిన స్కిల్ డెవలప్ సెంటర్లు.. ఇప్పుడు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి విస్తరించాయన్నారు. మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. మహిళలు వారి కాళ్ల మీద వారి నిలబడాలనే ఉద్దేశంతో ఈ కుట్టు మిషన్లు అందజేస్తున్నామని, పేద, మధ్య తరగతి మహిళలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు మేము కృషి చేస్తున్నాం.స్టార్టప్‌లు, ముద్ర రుణాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు కిషన్ రెడ్డి. గ్రామీణ ప్రాంతంలో మహిళలకు డ్రోన్ల వినియోగంపై శిక్షణ



ఇప్పించి.. వ్యవసాయంలో వాటిని వాడుతూ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు 'డ్రోన్ దీదీ' పేరిట కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే 15 వేల గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద శిక్షణ ఇచ్చి 15 వేల డ్రోన్లు ఇచ్చాం. అన్ని బ్యాంకులకు కూడా మోదీ ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు ఇచ్చింది. ముద్ర బ్యాంకు, స్వనిధి యోజన, స్వయం సహాయక సంఘాలకు లక్షల రూపాయల లోన్లు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. - మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగినప్పుడు ఈ సమాజం బాగు పడుతుంది. ఆ దిశగా మేము చర్యలు తీసుకుంటున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

# ఎట్టకేలకు మెగాస్టార్ ఇంటి గడప తొక్కిన అల్లు అర్జున్: ఫుల్‌స్టాప్..?!

**శాసనసభ / హైదరాబాద్ :** ఐకన్ స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్ చంచల్‌గూడ జైలు నుంచి విడుదల అయ్యారు. శనివారం తెల్లవారు జామున ఆయన భారీ బందోబస్తు మధ్య తొలుత గీతా ఆర్ట్స్ కార్యాలయానికి, ఆ తరువాత ఇంటికి చేరుకున్నారు.ఈ క్రమంలో ఆయన ఇంటికి సినీ ప్రముఖులు పోటెత్తారు. ఆప్యాయంగా పలకరిస్తోన్నారు.సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం మధ్యాహ్నం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఆయనకు బెయిల్



లభించింది. 50 వేల రూపాయల పూచీకత్తుపై నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది తెలంగాణ హైకోర్టు.దర్శకేంద్రుడు కే రాఘవేంద్ర రావు, సుకుమార్, వంశీ పైడిపల్లి, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు, హీరోలు నారాయణ మూర్తి, విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు, దర్శకుడు హరీష్ శంకర్, అక్కినేని నాగ చైతన్య, విక్టరీ వెంకటేష్.. ఇలా దాదాపుగా టాలీవుడ్ స్టార్ హీరోలందరూ అల్లు అర్జున్‌ను పలకరించిన వారిలో ఉన్నారు.తాజాగా మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వెళ్లారు అల్లు అర్జున్. కొద్దిసేపటి కిందటే చిరంజీవి ఇంటికి చేరుకున్నారు. బ్లాక్ కలర్ టీజీ 09 4666 కారులో మెగా కాంపౌండ్‌లో గ్రాండ్‌గా అడుగు పెట్టారు బన్నీ. ఆ సమయంలో అల్లు అర్జున్ వెంట తండ్రి అల్లు అరవింద్, భార్య స్నేహా రెడ్డి ఉన్నారు.చాలాకాలం తరువాత ఇంటికి వచ్చిన తన మేనల్లుడిని చిరంజీవి, ఆయన భార్య సురేఖ సాదరంగా ఆహ్వానించారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలో అల్లు అర్జున్ భావోద్వేగానికి గురయ్యారు. చిరంజీవి దంపతులకు నమస్కరించారు.ఎట్టకేలకు అల్లు అర్జున్.. మెగాస్టార్ ఇంటి గడప తొక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మెగా కాంపౌండ్‌తో విభేదాలు తలెత్తిన నేపథ్యంలో చాలాకాలం పాటు ఆయన చిరంజీవి కుటుంబానికి దూరంగా ఉంటూ వచ్చిన విషయం తెలిసిందే. చిరంజీవి సోదరుడు నాగబాబు పరోక్షంగా అల్లు అర్జున్‌ను విమర్శిస్తూ ట్వీట్లు, కామెంట్లు పోస్ట్ చేస్తూ వచ్చారు.కొణిదెల సురేఖ శనివారమే అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. తన మేనల్లుడిని పలకరించారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలో ఆమె భావోద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు పెట్టారు. ఆ సమయంలో సురేఖ సోదరుడు అల్లు అరవింద్ పక్కనే ఉన్నారు. చెల్లెలికి ధైర్యం చెప్పారు.

# ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల సర్వేలో అధికారులను పరుగులు పెట్టిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**జిల్లాలలో అధికారులు ఉరుకులు పరుగులు**

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను సేకరిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ ఒకరోజు ముందే సమాచారాన్ని ఇచ్చి అధికారులు ఆపై సర్వేను కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోను యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల కోసం సర్వే కొనసాగుతుంది. అయితే ఈ నెలాఖరులోగా ఈ సర్వేను పూర్తి చేయాలని సర్కార్ డెడ్లైన్ విధించడంతో క్షేత్రస్థాయిలో అధికారులను జిల్లా కలెక్టర్లు పరుగులు పెట్టిస్తున్నారు.

**ఒక్కొక్క సర్వేయర్ కనీసం 20 దరఖాస్తుల సర్వే**

రాష్ట్రవ్యాప్తంగా 80, 54,554 దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ని ఏర్పాటు చేసిన అధికారులు ఒక్కొక్క సర్వేయర్ కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని లక్ష్యంగా పెట్టారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేస్తున్నారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లిన తర్వాత అన్ని ధ్రువపత్రాలను పరిశీలించి ఆయా వివరాలను యాప్ లో నమోదు చేస్తున్నారు.

**సర్వే చేసి లబ్దిదారుల డేటా యాప్ లో**

ప్రస్తుతం మొదటి విడతలో స్థలం ఉండి నిరుపేదలైన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనుంది. ఇక సర్వే చేస్తున్న అధికారులు దరఖాస్తుదారుని ఫోటోతో పాటు వారు ఇల్లు కట్టుకోవడానికి సిద్ధం చేసుకున్న ఖాళీ స్థలాన్ని, అలాగే వారు ప్రస్తుతం ఉంటున్న ఇంటి చిత్రాలను కూడా తీసుకొని యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు. మొత్తంగా ఈ నెలాఖరుకు ప్రభుత్వం సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, అధికారులు మాత్రం అన్ని జిల్లాలలోను యుద్ధ ప్రాతిపదికన సర్వే కొనసాగిస్తున్నారు.

## కూలగొట్టుడే తప్పా..ఒక్క ఇల్లయినా కట్టావా..? రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇష్టం లేదన్నారు. ముఖ్యమంత్రిగా నీ పని అయిపోయిందని.. కేసిఆర్ డ్యూటీని మాణిక్ యాదవ్ నిర్వహించి నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉన్నారు. అమీన్‌పూర్‌తో నాకు మంచి అనుబంధం ఉందన్నారు.నీళ్ల బాధలు చూశాని.. ఇంటింటికి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. మిషన్ భగీరథతో బిందెలు పట్టుకునే అవసరం లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని.. మున్సిపాలిటీలు చేసిన ఘనత బీఆర్ఎస్‌ది.. ప్రజల కోసం ప్రశ్నిస్తే మమ్మల్ని తిడుతాడన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే తిట్లని.. 2లక్షల ఉద్యోగాలు ఎటుపాయే? అంటూ మండిపడ్డారు. 15 ఆగస్ట్ వరకు రుణమాఫీ చేస్తనని దేవుళ్ల మీద ఓట్లు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియేనని.. గద్దె ఎక్కి 12 నెలలు అయినా.. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే చొక్కా పట్టుకొని మా పైసలు ఎటుపోయేనని అడగాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఇస్తున్నాడు కదా..? ఇక్కడ రేవంత్ ఎందుకు ఇవ్వడు? తెలంగాణను తాగుబోతు తెలంగాణ చెయ్యాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు రక్ష అని.. రైతుబంధును బంధు పెట్టిండని.. రేవంత్ రెడ్డి యాదవ్‌లకి గోర్లని బంధు పెట్టిండన్నారు. రేవంత్ రెడ్డి హైడ్రాని తెచ్చిండు కులకొట్టుడు గానీ కట్టుడు ఒక్కటైనా కట్టావా రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. సంవత్సరంలో అల్లు అర్జునని అరెస్ట్ చేసి, దేవుండ్ల లగచర్ల రైతులను జైలులో పెట్టి రైతులను జైలులో పెట్టి హిట్ వికెట్ అయ్యాడని.. రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని.. ముఖ్యమంత్రిగా నీ పని అయిపోయిందన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లులపై సందిగ్ధత... రేపటి లిస్టు నుంచి తొలగింపు!

ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో సోమవారం (డిసెంబర్ 16) ఈ బిల్లులను ప్రవేశపెట్టబోతున్నట్టు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా వెనక్కి తగ్గింది. లోక్‌సభ సోమవారం బిజినెస్ అజెండా నుంచి వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులను తొలగించింది. ఈ మేరకు అప్‌డేట్ చేసిన లిస్టులో ఈ బిల్లులు కనిపించడం లేదు. దీంతో ఈ బిల్లులు చట్టసభల ముందుకు రావడంపై సందిగ్ధత నెలకొంది. కాగా, ఈ బిల్లులను కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ సోమవారం సభలో ప్రవేశపెడతారని ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. ఆ మేరకు లిస్టులో కూడా చేర్చింది. అవగాహన కోసం ఎంపీలకు బిల్లుల కాపీలను సైతం పంపిణీ చేసింది. అంతలోనే ఈ పరిణామం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.ఈ బిల్లులను తిరిగి ఎప్పుడు సభలో ప్రవేశపెడతారనే విషయంపై కూడా ఎలాంటి సమాచారం లేదు. డిసెంబర్ 20తో ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. సోమవారాన్ని మినహాయిస్తే మరో నాలుగు రోజులే మిగిలి ఉంటాయి. మరి ఈ సెషన్‌లోనే సభ ముందుకు బిల్లులను తీసుకొస్తారా... లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## కుంభమేళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

ఈసారి కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతుందని చెప్పారు.దాదాపు 30 కోట్ల మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు తాను కూడా కుంభమేళాలో పాల్గొంటున్నానని తెలిపారు. ఆదివారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహితంగా కుంభమేళాను జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన వేడుకల్లో మహా కుంభమేళా ఒకటని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వస్తుందని తెలిపారు. భారతదేశం నుంచి మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు.పవిత్ర నదుల్లో వందలాది సంవత్సరాలుగా కుంభ మేళా లు జరుగుతున్నాయని తెలిపారు. సాధారణ ప్రజలతో పాటు వేలాది మంది సాధు సంతులు ఈ కుంభ మేళాలో పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హిందువులు ఈ కుంభ మేళాలో పుణ్య స్థానాలు చేయడాన్ని పవిత్ర మైన రోజులు గా హిందువులు భావిస్తారన్నారు. ఆరు పుణ్య దినాల్లో గంగానదిలో చేయాలని చెబుతారని, అవి జనవరి 13,14,29, ఫిబ్రవరి 3,12,26 తేదీల్లో మంచి రోజులు అని చెప్పారు. తెలంగాణ నుండి భారీగా భక్తులు పాల్గొని పుణ్య స్నానం ఆచరిస్తారని అన్నారు. ప్రయాగ్ ఘాట్లో స్నానం చేస్తే ఎంతో మంచిదని భక్తులు విశ్వసిస్తారని చెప్పారు.

( మొదటి పేజీ తరువాయి )

## భూమిలేని పేదలకు.. ప్రతి కుటుంబానికి రూ.12 వేలు ఇస్తాం

భూమి లేని నిరుపేద కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చామని, డిసెంబర్ 28న పార్టీ ఆవిర్భవించిన రోజున ప్రతి కుటుంబానికి ఇవ్వనున్నామన్నారు. అంతేకాకుండా..'ఇందులో మేము ఎక్కడ వెనకడుగు వేయడం లేదు.. సంక్రాంతి నాడు రైతు భరోసా అందిస్తాం.. రైతుల పక్షాన కాంగ్రెస్ వుంటుంది.. గాలి మాటలు మిలాగా మేము ఎప్పుడు చేయం.. తప్పుడు కథనాలు సోషల్ మీడియా లో చేస్తూ పబ్బం గడుపునేందుకు బీఆర్ఎస్ చేస్తుంది. 22,500 కోట్ల బడ్జెట్ తో ఇళ్ల మంజూరు చేస్తున్నాం.. గాలికి బతికున్న పార్టీ బీఆర్ఎస్.. వున్నది లేనట్లుగా బీఆర్ఎస్ చెబుతోంది. తప్పుడు కథనాలు హాస్టల్ పై ప్రచారం బీఆర్ఎస్ చేస్తుంది.. పదేళ్ల కాలం నుంచి బీఆర్ఎస్ హాస్టళ్లపై ఎప్పుడు శ్రద్ధ పెట్టలేదు. ఔటర్ రింగ్ రోడ్ ను కూడా బీఆర్ఎస్ అమ్మేసుకుంది. అన్ని జిల్లాలను కలుపుతూ ఒక్క రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగనుంది. మధ్యలో హౌసింగ్ క్లస్టర్ లను ఏర్పాటు చేస్తున్నాము. శాశ్వత పద్ధతి లో నిర్మాణం జరుగుతుంది. ఫ్యూచర్ సిటీ నీ కూడా నిర్మాణం చెబుతోంది. తెలంగాణ 4 చోట్ల ఎయిర్పోర్ట్ లు నిర్మాణం జరుగబోతోంది.. కొత్తగూడెం రామగుండం అదిలాబాద్ వరంగల్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరుగనుంది.' అని భట్టి విక్రమార్క అన్నారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ .. సభ ముందుకు రెండు బిల్లులు

తెలంగాణ శాసనసభలో పర్యాటక విధానంపై సోమవారం స్వల్పకాలిక చర్చ జరగనుంది. ఈనెల 9న మొదలైన సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. సోమవారం నుంచి సమావేశాలు తిరిగి కొనసాగనున్నాయి.సమావేశాలు ఎప్పటి వరకు కొనసాగించాలన్నది బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.ఉదయం శాసనసభ ప్రారంభం కాగానే.. ఇటీవల మృతి చెంది మాజీ ఎమ్మెల్యేలకు సభ సంతాపం తెలపనుంది. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతుంది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ-2024 బిల్లు, తెలంగాణ యూనివర్సిటీల అమెండ్‌మెంట్ బిల్లు-2024ను సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశ పెడతారు.

## కోటి రూపాయలు ఇవ్వాలి

ఈ సందర్భంగా, మంద కృష్ణ స్పందిస్తూ... బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ రూ.1 కోటి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆ బాలుడి సోదరి చదువులకు అయ్యే ఖర్చులు కూడా అల్లు అర్జున్ భరించాలని అన్నారు. మా అసోసియేషన్, ఇతర సినీ ప్రముఖులు కూడా మృతి చెందిన మహిళ కుటుంబానికి చేయూతనివ్వాలని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట నివారించడంలో విఫలమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మంద కృష్ణ పేర్కొన్నారు.కాగా, తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాలుడ్ని పరామర్శించేందుకు సినీ ప్రముఖులు, నేతలు ఎవరూ రాకపోవడం బాధాకరమని అన్నారు.

## ప్రధాని ప్రసంగం బోర్ కొట్టిందంటూ ప్రియాంక సెటైర్

లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం స్కూలులో లెక్కల పీరియడ్ లాగా బోర్ కొట్టిందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సెటైర్ వేశారు. మ్యాథ్స్ సర్ వరుసగా రెండు పీరియడ్లు తీసుకుంటే పిల్లలు ఎలా ఫీలవుతారో తాను కూడా అలాగే ఫీలయ్యానని చెప్పారు. తనకు మాత్రమే కాదు బీజేపీ సీనియర్లకూ అలాగే అనిపించినట్లు ఉందనేందుకు మోదీ ప్రసంగించే సమయంలో వారి హావభావాలే నిదర్శనమని అన్నారు. ఓవైపు మోదీ ప్రసంగిస్తుండగా అమిత్ షా తలపట్టుకున్నాడని,నడ్డా చేతులు నలుపుకుంటూ కూర్చున్నాడని,పీయూష్ గోయెల్ నిద్ర పోయారని ఆరోపించారు.సభలో తొలిసారి ప్రధాని ప్రసంగం వింటుండడంతో ఆయన ఏదైనా కొత్త విషయం చెబుతారని తాను ఆసక్తిగా ఎదురుచూసినట్లు ప్రియాంకా గాంధీ చెప్పారు. అయితే, దాదాపు రెండు గంటల పాటు సాగిన సుదీర్ఘ ప్రసంగంలో మోదీ ఒక్క కొత్త విషయం కానీ,ఒక్క మంచి విషయం కానీ చెప్పలేదని విమర్శించారు. కాగా,ప్రధాని మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్,కేసీ వేణుగోపాల్ కూడా విమర్శలు గుప్పించారు.మోదీ తన స్పీచ్ లో వాట్సాప్ యూనివర్సిటీ సిగ్గుపడే రీతిలో పలు అబద్ధాలు చెప్పారని ఆరోపించారు.

# అమెరికా పర్యటనకు కేసీఆర్

ఇపుడు అమెరికాకు ఎందుకు వెళుతున్నారన్నది పార్టీ నేతలకు కూడా అంతుబట్టడంలేదు. మనవడు హిమాన్షు అమెరికాలో చదువుకుంటున్నాడు. మనవడితో గడిపేందుకు కేసీఆర్ అమెరికాకు వెళుతున్నారేమో అనే చర్చ పార్టీ నేతల మధ్య జరుగుతోంది.అమెరికాకు ఎప్పుడు బయలుదేరుతారనే విషయం స్పష్టంగా తెలియకపోయినా వెళ్ళిన దగ్గర నుండి రెండునెలలు ఉంటారని మాత్రం సమాచారం. పోయిన ఏడాదిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుండి కేసీఆర్ జనాల్లోకి పెద్దగా వచ్చిందిలేదు. ఈ ఏడాదిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే 17 సీట్లలో ఒక్కటంటే ఒక్కదానిలో కూడా గెలవలేదు. దాంతో అప్పటినుండి పూర్తిగా ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితమైపోయారు. ఎప్పుడైనా నేతలను పిలిపించుకుని సమావేశం అవటంమినహా పార్టీకార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. భారీ వర్షాలు, వరదముప్పు, కరువు ఇలా ఎలాంటి ప్రకృతి విపత్తులు వచ్చి జనాలు అల్లాడిన సందర్భాల్లో కూడా కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకు రాలేదు.తొందరలోనే స్థానికసంస్థల ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం తెలిసిందే. జనవరిలో లేదా ఫిబ్రవరిలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయని మంత్రులే చెబుతున్నారు. ఆ ఎన్నికల్లో అయినా పార్టీ విజయం కోసం కేసీఆర్ ప్రచారం చేస్తారా అనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇపుడు పార్టీ కార్యక్రమాలు మొత్తాన్ని మొన్నటివరకు కేటీఆర్, హరీష్ మాత్రమే చూసుకునే వారు. అలాంటిది వీళ్ళకు ఇపుడిప్పుడే కూతురు కవిత జతకలుస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ ముగ్గురికి తోడు కేసీఆర్ కూడా రోడ్డుమీదకు వస్తే బాగుంటుందని పార్టీ నేతలు చాలాకాలంగా అనుకుంటున్నారు. అలాంటిది ఇపుడు కేసీఆర్ అమెరికాకు వెళ్ళబోతున్నారనే సమాచారంపై నేతలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఫిబ్రవరిలో కేసీఆర్ తిరిగి వస్తారని జరుగుతున్న ప్రచారం చూస్తే ఈలోగానే స్థానికసంస్థల ఎన్నికలు జరిగితే పార్టీ తరపున అభ్యర్థుల ఎంపిక, ప్రచారం మాటేమిటనే చర్చ పెరిగిపోతోంది. అధికారికంగా కేసీఆర్ కుటుంబం కూడా అమెరికా పర్యటనను ధృవీకరించలేదు కాని వెళుతున్నారనే చర్చయితే బాగా జరుగుతోంది. మరి చివరకు ఏమి జరుగుతుందో చూడాలి.